సూర్య
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 26 ఫిబ్రవరి 2024 | పేజీలు 9



## కుప్పం ప్రజల జీవనాడి

# హంద్రీ-నీవా

**కుప్పం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీ నీవా పూర్తి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి**

**శాంతిపురం మేజర్ న్యూస్**



మిగతా 2 లో..

కుప్పం ప్రజల జీవనాడి హంద్రీ నీవా కాలువ అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కుప్పం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీ నీవా కాలువ పూర్తి చేశారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర విద్యుత్, అటవీ శాఖ మంత్రి,చిత్తూరు ఎం పి ఎన్.రెడ్డప్ప,జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎం ఎల్ సి భరత్ ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశీల రఘురాంలు ఈ నెల 26న ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గంలో పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గత ఎన్నికల సందర్భంగా కుప్పంకు హంద్రీనీవా నీటిని

## మళ్ళి జి డి నెల్లూరు

# వైసిపి అభ్యర్థి మార్పు ఉంటుందా?



### నారమల్లి పద్మజకు అవకాశం ?... రంగం లో మరో ఇద్దరు

జి డి నెల్లూరు వైసిపి అభ్యర్థి వ్యవహారం భేతాళుని కథలను గుర్తుకు తెస్తోంది. భేతాళుడు మళ్ళీ చెట్టు ఎక్కినట్టు అభ్యర్థుల పేర్లు వెలుగులోకి వచ్చి మళ్ళీ మాయం అవుతున్నాయి. ఉప ముఖ్య మంత్రి కె నారాయణ స్వామిని కాదని ఇక్కడ మరొకరికి టికెట్టు ఇప్పించాలని కొందరు కీలక నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి ప్రత్యక్షంగా స్వామి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పరోక్షంగా అందుకు సహకారం అందిస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో నారాయణ స్వామికి చిత్తూరు లోక్ సభ, ఎంపి ఎన్ రెడ్డప్పకు జి డి నెల్లూరు అసెంబ్లీ టికెట్టు ఇస్తామని జగన్ ప్రకటించారు. అదే సమయంలో మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ అక్క కుమారుడు నూకతోటి రాజేష్ కు టికెట్టు ఇప్పించాలని పెద్దిరెడ్డి ప్రయత్నం చేశారు.

మిగతా 3లో

## ప్రాణాలు తీస్తున్న

# ఆన్‌లైన్ బెట్టింగ్లు

**జీవితాలు నాశనం**
**చేసుకుంటున్న యువకులు**
**చరవాణిలో ద్వారానే**
**మొత్తం లావాదేవీలు**
**బెట్టింగ్ మాయల పడితే అప్పుల పాలే**



**వి.కోట మేజర్ న్యూస్**

సులువుగా డబ్బు సంపాదించాలని దురాశతో కొందరు ఆన్‌లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడుతున్నారు. తొలుత సరదాగా మొదలుపెట్టి అదే వ్యసనానికి బానిసగా మారి బతుకులను బలి చేసుకుంటున్నారు ముఖ్యంగా యువత బెట్టింగ్ మోజులో పడి ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. చాలామంది బెట్టింగ్ కాసీ నష్టపోయి అప్పులు పాలవుతున్నారు. కొందరు ఆత్మహత్యకు పాల్పడి కుటుంబీకులను కోలుకోలేని విషాదంలో ముంచేస్తున్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో విద్యార్థులు యువకులు ఆన్‌లైన్ అప్పు ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు.

వివరాలు 2 లో

## దేశంలోనే ఆదర్శంగా..

# సీఎం జగన్ జనరంజక పాలన



### చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

**మంగళం,మేజర్‌న్యూస్:** సీఎం జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ 99 శాతం నెరవేర్చడంతో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ.. కుటుంబ సభ్యుల్లా భావించి ప్రజా సేవకు సంకల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సజావుగా అందించేలా కృషి చేస్తున్నాం.. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని స్పష్టం చేశారు.



## బొజ్జల సుధీర్ రెడ్డిని

# ఎమ్మెల్యేగా గెలిపించండి

**తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి తేజస్విని**

2లో..

## సి ఎం రాకతో గట్టి భద్రత

# ఏ ఎస్ ఎల్ నిర్వహణ



4లో..

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

ముఖ్యమంత్రి జగన్ సోమవారం తిరుపతి రేణిగుంట విమానాశ్రయం రానున్న నేపథ్యంలో ఎఎస్ఎల్ లో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై జిల్లా జె సి, ఎస్పి సమావేశం నిర్వహించారు. ఆదివారం రేణిగుంట ఎయిర్ పోర్ట్ నందు ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం భద్రత పరమైన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పి మలిక గర్గ్, జిల్లా జె.సి ఇతర శాఖల అధికారులతో రేణిగుంట ఎయిర్ పోర్ట్ నందు సమీక్ష నిర్వహించి భద్రతా పరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ఎక్కడ రాజి పడకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామన్నారు.

## తిరుపతి ప్రెస్ క్లబ్

# అభివృద్ధికి కృషి చేస్తాను

**2024 ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్యే భూమన**

3లో..



# దేశంలోనే ఆదర్శంగా..సీఎం జగన్ జనరంజక పాలన

ఆదివారం తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట, మంగళం పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. మల్లంగుంట పంచాయతీలో కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. మల్లంగుంట పంచాయతీలో రూ.10 లక్షలతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. శుద్ధ నీటితో నింపిన క్యాన్ లను మహిళలు అందజేశారు. అంతకుముందు పంచాయతీలలో గజ మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ జెండా ఆవిష్కరణ లతో తుడా ఛైర్మెన్. పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. మహిళా సాధికారత చెక్కులను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందజేసిన ఘనత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సచివాలయం వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి పాలనను మరింత సులభతరం చేశారన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి భవిష్యత్తు తరాల మెరుగైన జీవన విధానాన్ని మార్గాలు వేశారని కొనియాడారు. నా తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమవుతాడని తెలియజేశారు. తనలాగే సంపాదనలో 70 శాతం ప్రజాసేవకు ఖర్చు చేసేలా అవగాహన కల్పించనున్నారు. ప్రజల పట్ల బాధ్యతగా ఉంటూ ప్రజాసేవకు సంకల్పిస్తాడని స్పష్టం చేశారు. ఆదరించి ఆశీర్వదించాలని మల్లంగుంట సభలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళలు మరింత ఆర్థికంగా బలోపేతం కావాలని వైఎస్సార్ ఆసరా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వారి పేరుతోనే ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అంతరాలు, పేదరికం ఒక్క విద్యతోనే దూరమవుతాయని నమ్మిన సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్యా దీవెన పథకాలను అమలు చేసి పేద విద్యార్థులు ఉన్నత చదువుకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దేశం గర్వించేలా విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలలో సమగ్రాభివృద్ధి సాధించినట్లు వెల్లడించారు. తాము కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చిపోయే వాళ్లం కాదని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొ న్నారు. నా తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజా ఆశీస్సులతో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి ప్రజల ఆదరణ పొందారున్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా మద్దతు పొందుతానని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి, మంగళం డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, మునస్వామి రెడ్డి, జయచంద్రా రెడ్డి, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్లు

ఉమ్మడి జిల్లాలోని ఇటీవల యువకులకు బెట్టింగ్లపై మోజు పెరిగిపోయింది. నిత్యం వేల సంఖ్యలో ఆన్లైన్ బెట్టింగులు జరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కేవలం సెల్ ఫోన్ల ద్వారా జరిగే ఈ బెట్టింగులను గుర్తించడం పోలీసులకు సైతం వీలు కాని పరిస్థితి. ఏది ఏమైనా బెట్టింగులు కారణంగా యువత జీవితాలు నాశనమవుతున్నాయి. చాలామంది యువకులు బైకులు, బంగారు ఆభరణాలు, చైన్లు ఉంగరాలను,అమ్ముకోవాల్సి వస్తుంది. అది చాల క అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. చాలామంది బెట్టింగులకు వ్యసనానికి బానిసలై చివరకు బలవంతంగా తమ చావును కొని తెచ్చుకుంటున్నారు.

ప్రస్తుతం సాగుతున్న బెట్టింగులు మూడు రకాలుగా ఉన్నాయి. కొంతమంది కలిసి ఆన్లైన్ పేమెంట్లు ద్వారా బెట్టింగ్ చేస్తున్నారు. ఇంకొందరు రహస్య ప్రదేశాల్లో ఉంటూ లైవ్ క్రికెట్ మ్యాచ్లు మొదలైనప్పటి నుంచి గ్రూపులోని వ్యక్తులు చాటింగ్ చేస్తూ బెట్టింగులు వ్యాపారం సాగిస్తున్నారు. ఎక్కువ మంది మాత్రం ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ఆన్లైన్లో ఎక్కువగా ఫెయిర్ మ్యాచ్, బెట్వే,10 క్రిక్,దఫాబెట్,22బెట్, ఫన్ 88,బెట్ విన్నర్,కామన్, కసుమో, రబోనా, ఎల్ వన్ బెడ్, డ్రీమ్ 11, 24 క్లబ్, బి క్రిక్, మోస్ట్ బెట్, ఐవిన్, మేల్ బెట్, బెట్ 365,పారి మ్యాచ్, ఫెయిర్ ప్లేటీ, గేమ్ యాప్ లు వాడుతున్నట్లు సమాచారం.

యువత టార్గెట్....జిల్లా సరిహద్దుల్లో కర్ణాటకలో బేతమంగళం,కే జి ఎఫ్, బంగారు పేట, బెంగళూరుకు చెందిన బెట్టింగ్ ముఠాలు జిల్లాల్లో ఏదేచంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ముఠాలకు వందల సంఖ్యలో ఏజెంట్లు ఉన్నట్లు సమాచారం. వీరు యువతను టార్గెట్ చేసుకొని మొబైల్ ద్వారా వారికి రూ. లక్షలు వచ్చాయి అంటూ చెబుతూ ఊబిలోకి దించుతున్నట్లు తెలిసింది.ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు....కొన్ని రోజుల క్రితం పుంగనూరు మండలం చంద్ర మాకుల పల్లెకు చెందిన వెంకటేష్ 24 ఆన్లైన్ బెట్టింగుకు కారణంగా సుమారుగా రూ 6 లక్షల ద్వారా అప్పులు చేసి వాటిని తీర్చలేక ఇంట్లోని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

బైరెడ్డిపల్లి మండలానికి చెందిన యువకుడు ఎనిమిది నెలల క్రితం క్రికెట్ బెట్టింగ్ కారణంగా అప్పుల పాలై బలవన్నరణానికి పాల్పడ్డాడు.

పెద్దపంజాణి మండలంలో ఒక యువకుడు ఏడాది క్రితం బెట్టింగ్ కారణంగా సమీపంలోని అడవిలోకి వెళ్లి ఉరివేసుకొని ప్రాణం తీసుకున్నాడు.

మదనపల్లికి చెందిన ఓ బిటెక్ విద్యార్థి బెట్టింగుకు అలవాటపడి తీవ్రంగా నష్టపోయాడు. చివరకు వీకోట మండలంలో ఇటువంటి కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. ఇలాంటి ఘటనలు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా జోరుగా జరుగుతున్నాయి. కొన్ని మాత్రమే ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఉమ్మడి జిల్లాల్లో వందల సంఖ్యల్లో ఉన్నట్లు తెలుస్తుంది.

### ప్రత్యేకంగా నిఘా



బెట్టింగులను అరికట్టేందుకు పకడ్బందీ చీరలు చేపడుతున్నాం. దీనిపై ప్రత్యేకంగా నువ్వు పెట్టాం. స్మార్ట్ ఫోన్లో సాగే బెట్టింగ్ వ్యవహారాలను కనుక్కోవడం కొంచెం కష్టమే. అయితే బాధితుల ద్వారా కీలక సమాచారాన్ని తెలుసుకొని బెట్టింగ్ ముఠాలను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ఉమామహేశ్వర్ రెడ్డి డి.యస్.పి పలమనేరు**

### పిల్లలను గమనించాలి



వీకోట పట్టణ ప్రాంతాల్లోని యువ కులు సెల్ఫోన్ల ద్వారా బెట్టింగు ల కు పాల్పడడం ఎక్కువయింది. ముఖ్య ంగా కాలేజీలకు వెళ్లే విద్యా ర్థులు బెట్టింగులకు అలవాటపడు తున్నారు. ఈ విషయంలో తల్లిదం డ్రులు అప్రమత్తంగా ఉండాలి. పిల్లలను నిశ్చిత్త ంగా గమనించా లి.పరీక్షలు దగ్గర ఉండడంతో తల్లితండ్రులు పిల్లలపై దృష్టి సాధించాలి. పట్టించుకోకుండా వదిలేస్తే ఇలాంటి వ్యసనాలకు బానిస అవుతున్నారు.

శ్రీనివాసులుజి...**జై భీమ్ నగర్ వి.కోట**

మొదటిపేజీతరువాయి....

## కుప్పం ప్రజల జీవనాడి హంద్రీ-నీవా

అందిస్తామని మాట ఇచ్చి పూర్తి చేశారన్నారు. కుప్పం ప్రాంతంలో అధిక సంఖ్యలో రైతులు హార్టికల్చర్ పై ఆధారపడి ఉన్నారని, హంద్రీ నీవా ద్వారా 54 చెరువులను నింపి దాదాపు 6,300 ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందన్నారు. పాలారు ప్రాజెక్ట్ నిర్మాణం పై ఉన్న సందిగ్ధం తొలగిపోవడంతో త్వరలో నిర్మాణం చేపట్టుటకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా కుప్పం నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు కొరత లేకుండా చూడలన్నది ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి ఉంచి గత నాలుగున్నర సంవత్సరాలలో అన్ని విధాలా అభివృద్ధి చేశారని, కుప్పంను మునిసిపాలిటీగా ప్రకటించి మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణం దాదాపు రూ.7 కోట్లతో పురోగతిలో ఉన్నదని, రూ.66 కోట్లు మునిసిపాలిటీ అభివృద్ధి కి కేటాయించడం జరిగిందని, కుప్పం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేశామని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా రామకుప్పం మండలం రాజుపేట వద్ద హెలిప్యాడ్, హంద్రీనీవా కాలువ పనులను శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద బహిరంగ సభ హెలిప్యాడ్ లలో జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈకార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ సి రాజగోపాల్,ఆర్ డి ఓ లు, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు ఎమ్మెల్సీ భరత్ రెస్కో చైర్మన్ చెందిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

**గొల్లపల్లి గ్రామంలో వైభవంగా**

# పశువుల పండగ,,



**రామచంద్రాపురం మేజర్ న్యూస్...** రామచంద్రపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో జల్లి కట్టు సంబరాలను వైభవంగా నిర్వహించారు. పశువుల కాపర్లు ముందుగా తమ తమ పశువులను,కోడె గిత్తలను దొడ్లలో ఉంచి కొమ్ములకు అందంగా రంగులు వేశారు. చెక్కలతో పట్టీలను తయారు చేయించి రంగు పేపర్లతో తమ అభిమాన పార్టీ నాయకుల ఫోటోలతో జండాలతో ప్రభలు తయారు చేశారు. చురుకు గా పరిగెత్తగలిగే పశువుల కొమ్ములకు చక్కపట్టిలను గట్టిగా ముడివేశారు. కోడెగిత్తలకు నూతన వస్త్రాలు పెద్దపెద్ద చెక్క పలకలు ప్రభలతో అలంకరించి దొడ్లో పూజలు చేశారు. నడి వీధిలో ఒకచోట నీళ్లు పోసి అల్లిని నిర్ణయించారు. పశువులను ఒడిసిపట్టి పలకలను చేజిక్కించు కోవడానికి పలు మండలాల నుంచి వేలాదిమంది యువత తరలివచ్చారు గ్రామ పెద్దలు అల్లివద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకు ఓన్నారు. ఒక్కొక్క గడ్డి నుంచి పశువులను వదులుకుంటూ యువకులు ముందు దారి చూపుతూ పరిగెత్తుతూ ఉంటే పశువుల వెనుక వైపు నుంచి డబ్బులతో బెదిరిస్తూ పశువులను బెదిరించారు వేగంగా దూసుకు వస్తున్న పశువులను ఒడిసి పట్టుకోవడానికి యువత కసి కసిగా ముందుకురికారు ఈ ప్రయత్నంలో కొంతమంది పశువుల వరవడికి తట్టుకోలేక కిందపడి గాయాల పాలయ్యారు. కొందరు సాహసించి పశువులను ఒడిసి పట్టుకొని వాటితో పాటు కొంత దూరం పరిగెత్తి నిలువరించి చక్కపట్టిలను చేజిక్కించుకొని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కేరింతలు కొట్టారు. గాయాల పాలైన వారికి గ్రామంలో ప్రథమ చికిత్స అందించారు. చురుకుగా పరిగెత్త కలిగిన కోడెగిత్తలకు విలువైన నగదు బహుమతులు కూడా ప్రకటించారు. కొన్ని కోడె గిత్తలను వదిలిపెట్టిన వాటి మీద చేయి వేయడానికి యువకులు భయపడి వెనుకడుగు వేయడం గమనార్హం. మొత్తం మీద జల్లికట్టు సంబరాలను తిలకించడానికి వేలాదిమంది గొల్లపల్లి గ్రామానికి తరలిరావడం భవనాలపై చెట్ల పైన కూర్చొని సంబరాలను తిలకిస్తూ ఆస్వాదించడం చెప్పుకోదగ్గ విషయం.

# బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎన్ వి ఎస్ కల్యాణ మండపంలో తెలుగు ప్రొఫిషనల్ వింగ్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డితో ప్రొఫిషనల్స్ మీట్ ది లీడర్ కార్యక్రమం జరిగింది, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం అంటే చాలా పవిత్రమైనది, అలాంటి శ్రీకాళహస్తిని అపవిత్రం చేసిన మధుసూదన్ రెడ్డిని ఇంటికి పంపడానికి ప్రజలందరూ సిద్ధం కావాలని, శ్రీకాళహస్తి అభివృద్ధి అంటే మనకు వినబడే పేరు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని వారి తనయులైనటువంటి బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజల తరుపున అసెంబ్లీలో శ్రీకాళహస్తి ప్రజల కొరకు పోరాడే విధంగా ప్రజలందరూ సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గన్ని ఒక ఆధ్యాద్మిక నగరంగా తీర్చిదిది, లా అండ్ ఆర్డర్ సక్రమంగా అమలు చేసి తీరుతామని తెలిపారు, శ్రీకాళహస్తి అభివృద్ధి అంటే ఏంటో చేసి తిరుతనని, గోపాలన్నకి చెడ్డ పెరు తీసుకురానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రొఫిషనల్స్ అడిగిన ప్రశ్నలకు సుధీర్ రెడ్డి సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకులు సుమంత్, నియోజకవర్గం అధ్యక్షులు మోహన్ లాల్ అడ్వకేట్ లు ఉదయ్ కుమార్, కమల్, సంధ్య పాల్గొన్నారు.



# తిరుపతి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తాను

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని అగ్రగమిగా తిరుపతి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2024 నూతన డైరీని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మేయర్ డాక్టర్ ఆర్. శిరీషలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ 30 సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే తిరుపతి ప్రెస్ క్లబ్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉంది అని అన్నారు. అలాంటి ప్రెస్ క్లబ్ కు పాము ఎప్పుడు మద్దతుగా ఉంటామని చెప్పారు. ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ దిన దిన అభివృద్ధి చెంది 30వ వసంతలోకి అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సభ్యుల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని చెప్పారు. సంక్షేమ నిధి సేకరణ, ప్రెస్ క్లబ్ కి సొంత స్థలం సాధించేందుకు త్వరలో ప్రత్యేక కమిటీలు వేస్తామని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళతామని చెప్పారు. అంతకుముందు సీనియర్ జర్నలిస్టులు పివి రవికుమార్, నేతాజీ, బివి రమణ, టీవీ9 రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు వివిధ పట్ల క్రమశిక్షణ, శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సొంత స్థలం సాధించేందుకు సీనియర్ల సహకారం తీసుకోవాలన్నారు. అసలు ఈ స్థాయికి చేరుకునేందుకు ఎందరో నిస్వార్థంగా సేవలందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీలు లావణ్య కుమార్, దినేష్, సీనియర్ జర్నలిస్టులు మోహన్ రావు, గాంధీ, చెన్నా మురళి, సురేందర్ రెడ్డి, కోలా లక్ష్మీపతి, వరదరాజులు, నరేంద్ర, శివ శంకర్, వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# బిజెపితో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

**వైసీపీకి దోచుకోవడం దాచుకోవడం తెలుసు ...జిల్లాలో అభివృద్ధి బిజెపితోనే సాధ్యం కాదనే ధైర్యం, దమ్ము వైసీపీకి ఉందా.?...**

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజా పోరు కన్వీనర్ ఎస్.ముని సుబ్రహ్మణ్యం సవాల్.**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**దేశ సమగ్రాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, నిధుల కేటాయింపుతోనే ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, రాష్ట్ర ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప చేస్తున్నది ఏమీ లేదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజా పోరు జిల్లా కన్వీనర్ ఎస్.ముని సుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆదివారం నగరంలో ఐదు ప్రాంతాల్లో ప్రజా పోరు ను బీజేపీ నాయకులు నిర్వహించారు. ముందుగా మున్సిపల్ పార్కు ఆ తరువాత కపిల్ తీర్థం నంది సర్కిల్ వద్ద, బైరాగి పట్టెడ పార్కు, బైరాగి పట్టెడ ఆర్చి, డిఆర్ మహాల్ రోడ్ లోని టీవీఎస్ షో రూమ్ ల వద్ద జరిగిన ప్రజాపోరు కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రజాపోరు జిల్లా కన్వీనర్ ఎస్ ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలో లేకున్నా పేద, బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, అలాగే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేదోడుగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. ప్రజలకు స్వచ్ఛభారత్ మిషన్ కింద పరిశుభ్రమైన వాతావరణం, అమృత్ పథకం కింద స్వచ్ఛమైన త్రాగునీరు, అందరికీ విద్యా, వైద్యం అందించడానికి ప్రధాని నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. స్వచ్ఛభారత్ కు ప్రత్యేక నిధులను కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పని చేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మానసికంగా కుంగదీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతినెల జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నా, ప్రశ్నిస్తున్న కార్మికులను, ఉద్యోగులను అరెస్టులు చేసి, కేసులు పెట్టి వేధిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి దేశంలో మరెక్కడా లేనివిధంగా 26 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే అవి కూడా తామే ఇస్తున్నామని చెప్పుకోవడం వైసిపి ప్రభుత్వానికి చెల్లిందని ఎద్దేవా చేశారు. నిరుపేదలకు ఐదు సంవత్సరాల వరకు ఇంటిలోని ప్రతి ఒక్కరికి ఐదు కేజీలు ఉచిత రేషన్ బియ్యం, అంత్యోదయ పథకం కింద 30 కేజీల బియ్యం, అమృత్ పథకం కింద 200 రూపాయలకే కొళాయి కనెక్షన్లు అందజేస్తున్నది కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఆయన వివరించారు. తిరుపతి నగరంలో ప్రజల కోసం బిజెపి ప్రభుత్వం నిధులను కేటాయిస్తే కనీసం నరేంద్ర మోడీ పేరు కూడా లేకుండా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో ప్రచారం చేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఏ అభివృద్ధి పనులు చేశారో, అందులో కేంద్ర ప్రభుత్వం నిధులు ఎంతో చెప్పే ధైర్యం వైసిపి ప్రజా ప్రతినిధులకు ఉందా అని ప్రశ్నించారు. అవసరమైతే దీనిపై బహిరంగ చర్చకు కూడా తాము సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ప్రకృతి వనరులను దోచేస్తూ, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, ప్రజలపై చెత్త పన్ను విధిస్తూ, విద్యుత్ చార్జీల ధరలు పెంచుతూ, నాలుగున్నర ఏళ్లలోనే ప్రజలకి ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బిజెపికి అండగా నిలిస్తే వారి వెంట ఉండి, వారి సంక్షేమం – అభివృద్ధికి బిజెపి బాటలు వేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, పెనుబాల చంద్రశేఖర్, అజయ్ కుమార్, గుండాల నాయక్, వరప్రసాద్ బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి....

## మళ్ళి జి డి నెల్లూరు

## వైసిపి అభ్యర్థి మార్పు ఉంటుందా?



(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)... నారాయణ స్వామిని తిరుపతి ఎంపిగా పంపాలని భావించారు. అయితే స్వామి నేరుగా జగన్ ను కలసి పట్టు పట్టడంతో తిరిగి జి డి నెల్లూరు ఆయనకే ఇస్తామని తెలిపారు. రాజేష్ కు సత్యవేడు స్థానం కేటాయించారు. స్వామి, జ్ఞానేంద్ర మధ్య సఖ్యత కుదిర్చే ప్రయత్నం చేశారు. అయితే కుతూహలమ్మ కుమారుడు డాక్టర్ హరికృష్ణ చాపకింద నీరులా టికెట్టు కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఆయనకు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, మిథున్ రెడ్డి మద్దతు ఉందని తెలిసింది. స్వామిని తిరుపతి ఎంపిగా పంపి హరికృష్ణకు జి డి నెల్లూరు టికెట్టు ఇస్తే గెలుపు సులభం అన్న భావనకు వచ్చారు. ఆయన 2019 ఎన్నికల్లో ఇక్కడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇదిలా ఉండగా హటాత్తుగా వైసిపి అధికార ప్రతినిధి నారమల్లి పద్మజ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. మాజీ ఎంపి శివప్రసాద్ చెల్లెలు అయిన ఆమె జి డి నెల్లూరు మండలానికి చెందిన సుబ్రమణ్యం రెడ్డిని వివాహం చేసుకున్నారు. గతంలో ఆమె పలు సార్లు కాంగ్రెస్ టికెట్టు ఆశించారు. ఉప్పు ఆమెకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఆశీస్సులు ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. రెండు రోజుల క్రితం నారాయణ స్వామిని అధిష్టానం విజయవాడకు పిలిపించి మాట్లాడి నట్టు సమాచారం. అయితే ఆయన జి డి నెల్లూరు కోసం పట్టుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో స్వామి పట్టు నిలుపు కుంటారా లేక మరొకరు టికెట్టు పట్టుకెలుతారా అన్నది వేచి చూడాలి.

## రగ్బీ క్రీడా అబ్జర్వర్‌గా వి.సేతురామ్

**సేతురామ్‌ను అభినందించిన విసి జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ**



**తిరుపతి ఎడ్యు కేషన్, మేజర్ న్యూస్:** ఖేలో ఇండియా నాలుగవ ఎడిషన్‌లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 29వ వరకు అస్సాం గౌహతిలో జరుగుతున్న అఖిల భారతీయ రగ్బీ క్రీడలకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి. సేతురామ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ ద్వారా అబ్జర్వర్‌గా నియమితులైయ్యారు. అక్కడ జరుగుతున్న ఈ పోటీలకు 19 తేదీ నుండి 24వ తేదీ వరకు అబ్జర్వర్‌గా ఉన్నారు. ఈ పోటీలను దేశ ప్రధాన నరేంద్ర మోదీ, స్పోర్ట్స్ మినిస్టర్ అండ్ యూత్ అఫైర్స్, అస్సాం స్పోర్ట్స్ మినిస్టర్, ప్రెసిడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ వారిచే ఘనంగా ప్రారంభించారు. ఈ మేంకు ఆదివారం రగ్బీ క్రీడకు అబ్జర్వర్‌గా నియమితులైన వి. సేతురామ్ ను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. యస్. ఆర్ కృష్ణమూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ అభినందించారు. అనంతరం వి. సేతురామ్ మాట్లాడుతూ ఈ పోటీలకు అఖిల భారతీయ స్థాయిలో అబ్జర్వర్‌గా నియమితుల కావడం ఆనందంగా ఉందని చెప్పారు. విశ్వవిద్యాలయం లోని అధికారులు, సేతురామ్ ను అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

# జిల్లా సమీక్ష సమావేశం!



**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్)..** మార్చ్ 1 తేదీన ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల తిరుపతి బహిరంగ సభకు విచ్చేస్తుందన్న సందర్భంగా..తిరుపతి జిల్లా సమీక్ష సమావేశాన్ని ఆదివారం స్థానిక గాంధీభవన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కేంద్ర మాజీ మంత్రి డాక్టర్: చింతా మోహన్ విచ్చేసి బహిరంగ సభ విజయవంతానికై దశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి,చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్,తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి,ఏపీసిసి ఉపాధ్యక్షులు రామ్ భూపాల్ రెడ్డి,ఏపీసిసి ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు,సర్వేపల్లి ఇంచార్జ చంద్రశేఖర్,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు రవి,తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ మజీద్ పటేల్,తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజోవతి,పీసీసీ కార్యదర్శి నారాయణ,జిల్లాసేవాదళ్ కో–ఆర్డినేటర్ శోభ,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ శాంతి యాదవ్,మాజీ పీసీసీ కార్యదర్శి పరదేశి, ఎన్.ఎస్.యు.ఐ తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్,యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, తిరుపతి నగర కమిటీ సభ్యులు మున్వేర్, సమీవుల్లా,రమేష్ రెడ్డి, మహేష్ రాయల్, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్ గారు,తిరుపతి నగర కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు భాస్కర్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ సుభాషిని గారు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం.



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ థామస్ పార్టీ నిర్ణయించడంతో యువకులు సంబరాలు జరుపుకున్నారు. అభ్యర్థిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగ యువ నాయకుడు రాజా మాట్లాడుతూ జీడి నెల్లూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గా డాక్టర్ థామస్ ను చంద్రబాబునాయుడు,ప్రకటించడంతో గోపిశెట్టిపల్లి గ్రామ యువ నాయకుడు రాజా, కార్యకర్తలు చంద్రబాబు, మురళి, గోవింద్,డాక్టర్ థామస్‌ను ఘనంగా పూలమాలవేసి సన్మానించారు. ఈ కార్యక్రమం యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలన



**సోమల,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఎంపీ మిథున్ రెడ్డి నిధులతో నూతనంగా నిర్మిస్తున్న బస్ షెల్టర్ వద్ద వేస్తున్న సీసీ రోడ్డు పనులను సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంక టేశ్వర రావు ఆదివారం పరిశీలించి పలు సూచనలు ఇచ్చా రు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర,మాజీ ఎంపీటీసీ రమణయ్య, వైఎస్సార్ సీపీ నేత సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధ వైద్యంలో సమగ్ర ఆరోగ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ప్రాచీన వైద్యంలో ఒకటైన సిద్ధ వైద్య పద్ధతులతో ప్రజలు సంపూర్ణ సమగ్ర ఆరోగ్య వంతులుగా ఉండవచ్చునని సిద్ధ వైద్య నిపు ణులు మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం రైల్వే కాలనీ లోని సరస్వతి శిశు మందిర్ లో సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అంతరించిపోతున్న ప్రాచీన వైద్యాన్ని తిరిగి ప్రజలకు అందించాలన్న సంక ల్పంతో సేవా భారతి స్వచ్ఛంద సంస్థ కేసవ సేవా సమి తి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పా టు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు వెన్నునొప్పి, మోకా ళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, భుజాల నొప్పులు, కీళ్ల నొ ప్పులు ,పక్షవాతం, కడుపునొప్పి ,గ్యాస్ ప్రాబ్లం, వినికిడి లోపం తదితర ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మూడు నెలలపాటు ప్రతి నెల చివరి ఆది వారం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామ న్నారు. నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చరకుడు రచించిన ఆయుర్వేద వైద్య గ్రంథంలో కూడా సిద్ధ వైద్యం గురించి వివరించారని, అలాంటి ప్రాచీన వైద్యం ద్వారా ప్రజలు అన్ని రోగాలు నయం చేసుకోవచ్చన్నారు. సేవా భారతి సమితి సభ్యు లు మునిరత్నం, కీర్తి వెంకయ్య, చం ద్రారెడ్డి, హేమంత్ కుమార్, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మునిరత్నం పాల్గొన్నారు.



## మసెమ్మ దేవతకు మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**జిల్లాలో తొలిసారిగా పుంగనూరు మండలం కురప్పల్లి గ్రామంలో మసెమ్మ జాతర ప్రారంభం కావడం విశేషం. ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపి రెడ్డప్ప, మసెమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరలో ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అభివాదం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెదిద్దరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన సుమారు 40 గ్రామాల ప్రజలు వైభవంగా నిర్వహించే జాతరలో పాల్గొనడం ఎంతో అదృష్ట మన్నారు. అమ్మవారి చల్లని చూపులతో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని ఆకాంక్షించారు. . టిటిడి బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, ఎంపీపీ అక్కసాని భాస్కర్ రెడ్డి, పికేఎం ఉడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, మున్సి పల్ చైర్మన్ అలీమ్ భాష, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జయరాంరెడ్డి, దేశి దొడ్డి ప్రభాకర్ రెడ్డి, చెంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి యా దవ్,రెడ్డప్ప,శంకరప్ప,పాల్గొన్నారు.

## రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గ పర్యటన వివరాలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్**

ఉదయం10.25 గం. లకు రాజుపేట్, రామకుప్పం మండలం హెలిప్యాడ్, ఉదయం10.40 గం. లకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ నీరు విడుదల సందర్భంగా పూజా కార్యక్రమం, ఉదయం. 10.45 గం. లకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ నీరు విడుదల, ఉదయం. 11.45 గం. లకు శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హెలిప్యాడ్ కు రాక, .ఉదయం 11.25 గం. లకు గుండిశెట్టి పల్లి వద్ద బహిరంగ సభకు హాజరు, మధ్యాహ్నం. 2.20 గం.లకు రేణిగుంట తిరుగు ప్రయాణం ఉంటుందని జిల్లా కలెక్టర్ సన్మోహన్ తెలిపారు.

# మీ జీవితాన్ని పునఃప్రారంభించండి

### సబ్ జైల్ లో సిటీ ఛాంబర్ 1083 వ్యక్తిత్వ వికాస శిక్షకులు కార్యక్రమంలో పలువురు వక్తలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**మీ జీవితాన్ని పునః. ప్రారంభించాలని' అనే అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు కె.ఎస్.వాసు శిక్షణ కార్యక్రమన్ని ఆదివారం తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1083 వ కార్యక్రమాన్ని తిరుపతి సబ్ జైల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శ్రీహరి, స్విమ్స్ ఫీషియోథెరఫీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, మహిళా విశ్వవిద్యాలయం న్యాయవిభాగాధిపతి డా.మాధురి పరదేసి, ప్రముఖ సంఘసేవకురాలు తులసి నెహ్రు, తిరుపతి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరుకాగా సబ్ జైల్ సూపరింటెండెంట్ గురుశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ జీవిత లక్ష్యాన్ని తెలియచేసే శిక్షణా తరగతులు సబ్ జైల్‌లో నిర్వహించడం చాలా గొప్ప ఆలోచన అని, అధ్యక్ష, కార్యదర్శులు ఆ యుబుఖాన్, షణ్ముగం యాదవ్ లను వారి సభ్యులను అభినంది ంచారు. మహిళా విశ్వవిద్యాల యం న్యాయవిభాగాధిపతి డా. మాధురి పరదేసి మాట్లాడుతూ క్షణికావేశంలో మ నం చేసే తప్పు మన కుటుంబ సభ్యులం దరిని సంఘంలో తలదించుకొనేటట్లు చే స్తుందని, కావున ప్రతి ఒక్కరు నీతి నిజా యతితో కుటుంబ సభ్యుల పట్ల భాధ్యత ఆలోచించి గౌరవప్రదమైన జీవితాన్ని పున ప్రారంభించాలన్నారు. స్విమ్స్ ఫీషియోథెరఫీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ మన సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న పేదరికం, నిరక్షరాస్యత సామాజిక అసమానతలు కొన్ని నేరాలకు కారణం అవుతున్నాయని, వాటిని క్రమశిక్షణతో ఎదుర్కొన్నప్పుడు ప్రతి సమస్యకు పరిష్కరం కనిపిస్తుందని, యోగ మరియు ధ్యానం వంటి సాధనాలు ఉన్నతంగా ఆలోచించడానికి సహాయపడతాయని సూచించారు. తిరుపతి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ సేవ భావంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ కేవలం తిరుపతి సిటీ ఛాంబర్ ఒకటే అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తులసి నెహ్రు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ద్వారా కనీసం నలుగురిలో పరివర్తన వచ్చినా ఇటువంటి కార్యక్రమాలకు ప్రయోజనం చేకూరినట్లేనని తెలియజేశారు. అనంతరం ఖైదీలకు పుస్తకాలను స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, ప్రాజెక్ట్ చైర్మన్లు పూసల కరుణానిధి, ప్రొ. స్టాన్లీ జయకుమార్ పాల్గొన్నారు.



## నేడు మహానంది ప్రారంభోత్సవం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**వరదయ్యపాలెం లోని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత త్రయంబకేశ్వరస్వామి దేవస్థానం,రాజగోపురం ఎదుట నిర్మించిన మహానంది ని శాస్త్రోక్తంగా 26-2-2024 సోమవారం ఉదయం 9:00 గంటలకు ప్రారంబోత్సవం చేయనున్నట్టు ఆలయ ధర్మకర్త మరియు దాతల సమన్వయ కర్త డా.బొప్పన మోహన్ మురళి తెలిపారు.కావున భక్తులు అందరూ పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా అభిషేకం, విశేష పూజలు, హెూమం నిర్వహించబడునని తెలిపారు. భక్తులు దర్శనం చేసుకుని, తీర్థ, ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరు.

## వాలంటీర్ల సేవలకు సన్మానం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలంలోని రాజుపల్లె సచివాలయంలో వాలంటీర్ల సేవలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ వ్యవస్థను ప్రారంభించారన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ను నియమించి ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిలా పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ వాలంటీర్ అందరి మన్నలను పొందుతున్నారన్నారు. అలాగే కరోనా సమయంలో అమోఘమైన సహాయ సహకారాలు అందించి వాలంటీర్ వ్యవస్థ ను పొరుగు రాష్ట్రాలు భేష్ పొగుడుతూ ఈ విధానాన్ని వారు కూడా అమలు చేయాలనే ఆలోచనలు మొదలయ్యేలా వాలంటీర్ వ్యవస్థ తద్వారా వాలంటీర్లు అందరి ప్రశంసలను పొందుతున్నారన్నారు. వాలంటీర్ల సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రోత్సాహక నగదు క్రింద ఒక్కొక్కరికి 15000 మంజూరు చేస్తోందనన్నారు.ఈ సందర్భంగా వాలంటీర్లను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కళ్యాణ కట్ట క్షురకులకు జీతాలు పెంచాలి!... వక్తల డిమాండ్!



**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్)...** కళ్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకులకు జీతాలు పెంచాలని,తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆదివారం యశోద నగర్ లోని సిఐటియు ఆఫీసులో క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.గంగులప్ప అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకొని వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. జీతాలు పెంచి, బ్రహ్మోత్సవ బహుమానం, లడ్డు ,వడ సౌకర్యాలు కల్పించాలని కోరారు. టిటిడి పాలక మండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కళ్యాణకట్ట బార్బర్లకు న్యాయం చేయాలని అన్నారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఐక్యంగా ఉంటూ పోరాటాల ద్వారానే సాధించుకోవాలని అన్నారు .కళ్యాణ కట్ట ద్వారా వచ్చే ఆదాయాన్ని కళ్యాణకట్టలో పని చేస్తున్న బార్బర్ల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు.రేపు జరిగే పాలకమండలి సమావేశంలో జీతాలు పెంపుపై నిర్ణయం చేయాలని కోరారు.నాయి బ్రాహ్మణ సేవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పలమనేరు యుగంధర్ మాట్లాడుతూ కొంతమంది అధికార దాహంతో కులవృత్తికి అన్యాయం చేస్తున్నారని తప్పు పట్టారు.సిఐటియు నాయకులు టి. సుబ్రమణ్యం,మునిరాజా, ర ఘు,పార్థసారధి రెడ్డి, అర్.లక్ష్మి ,ఎం.జయంతి, కళ్యాణకట్ట నాయకులు శ్రీహరి,ప్రసాదు,రెడ్డప్ప, నరేంద్ర, వెంకటేశు పాల్గొన్నారు.

## సి ఎం రాకతో గట్టి భద్రతప ఎస్ ఎల్ నిర్వహణ

పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పటిష్ఠమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణం అయ్యే వరకూ ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గట్టి బద్రత కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయపరచుకుంటూ ప్రణాళికా బద్ధంగా, సమిష్టిగా ముందుకు వెళ్లి పర్యటనకు భద్రత కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్,ఐపీఎస్., ఏఎస్పీలు కులశేఖర్, శ్రీనివాస రావు,ఆర్డీవో శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, డీఎస్పీ లు ఎస్బి భాస్కరరెడ్డి, రేణిగుంట భవ్య కిషోర్, డిఎంహెచ్ఓ శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, పాల్గొన్నారు.

## శివయ్య నిత్య అన్నదాన పథకంనకు విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు నిత్యాన్న దానం నెల్లూరు చేజర్ల కొండా రెడ్డి ఇందిరమ్మ దంపతులు కుటుంబ సభ్యులు నిత్యాన్నదానం 50,000 యాభై వేల రూపాయలు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి అందజేశారు. వారికి ధర్మకర్తల మండలి అధ్యక్షులు స్వామి- అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి కుటు ంబ సభ్యులందరూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఆలయ అర్చకులచే వేదమంత్రాలతో ఆశీర్వాదం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం పాలక మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్,రమాప్రభ ప్రత్యేక ఆహ్వాన సభ్యులు చింతామణి పాండు దేవస్థానం అధికారులు పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర పరిశ్రమకు కృషి చేస్తాం

### ఏపి ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో నిర్మాత ఎ.ఎం.రత్నం వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**హైదరాబాద్ కు సమాంతరంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ చిత్రపరి శ్రమను బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్య మండలి (ఏపి ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్) కృషి చేస్తున్నదని ప్రముఖ నిర్మాత, ఏపి ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు ఎ.ఎం.రత్నం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల సమావేశం ఆదివారం ఎయిర్ బ్యెపాస్ రోడ్డులోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ఆడిటోరియంలో ఎ.ఎం.రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలోనే సినిమా చిత్రకరణలను ప్రోత్సహించడం, ప్రభుత్వపరంగా నిర్మాతలకు వున్న రాయితీల గురించి అవగాహన కల్పించడం, జిల్లాల వారీగా ఫిల్మ్ ఛాంబర్ కమిటీలు ఏర్పాటు చేయడం, కళాకారులకు, ఇతర సాంకేతిక నిపుణులకు వృత్తి నైపుణ్యం పెంచడంపై శిక్షణ ఇవ్వడం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ స్టూడియో నిర్మించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఫిల్మ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జెవి మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిర్మాతలు ఇక్కడే చిత్రీకరణలు చేయాలని, ఇందుకు ఛాంబర్ కూడా సహకరిస్తుందని చెప్పారు. ఏపిలోనే షూటింగులు చేస్తే ప్రభుత్వం నుంచి రాయితీలు లభిస్తాయని, లొకేషన్లను ఉచితంగా ఇస్తుందని వివరించారు. నిర్మాతలు, దర్శకులు, నటీనటులు అందరూ కలసికట్టుగా చిత్రపరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

**జిల్లాల కోఆర్డినేటర్ల నియామకం....**ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్‌గా ఎ.వి.రవిచంద్రారెడ్డి, చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్‌గా జెమిని కాంత్, అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్‌గా నక్కా రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు కళాకారులను ఎ.ఎం.రత్నం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ నాయకులు పి.విజయవర్మ, మంతా శ్రీనివాస్, ఎన్.ఎస్.మూర్తి, పి.రమణారెడ్డి, పిడిఆర్ ప్రసాద్‌రెడ్డి, రవీంద్ర గోపాల, వింజమూరి మధు, మిత్తాన ఈశ్వర్‌రావు, నెల్లూరు కోఆర్డినేటర్ కళాంజలి అనంత్, సెన్సార్ బోర్డ్ మెంబర్ మారం విజయలక్ష్మి పాల్గొన్నారు.



# గ్లాసు గుర్తుకి ఓటు వేయండి

## - కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం, ఎగువ వీధి పంచాయతీ ఎగువ వీధి హరిజనవాడ, కోట గ్రామాల్లో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటా వినుత కోటాకి మంగళ హారతులతో ఆహ్వానం పలికిన ప్రజలు. పూల వర్షంతో ఘన స్వాగతం పలికిన జనసైనికులు, రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కావలి శివకుమార్, నాయకులు దాము, వెంకటేష్, జనసైనికులు గురవయ్య, నవీన్, విజయ్, ప్రసాద్, బి.నవీన్, భాను ప్రసాద్, వై. వెంకటేష్ ,అశోక్, మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, తోట గణేష్, నాయకులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, పేట చిరంజీవి, రాజ్య లక్ష్మి, నక్కా ప్రసాద్, రఫీ, శారద, రాజేష్, సురేష్, హేమంత్ గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకుని బస్టాండ్ కాంప్లెక్స్ !

**- వర్గ విభేదాలతోనే కారణమా...**
**- కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న దుకాణా దారులు, ఆటో స్టాండ్ నిర్వాహకులు**
**- చోద్యం చూస్తున్న మండల అభివృద్ధి అధికారులు, పోలీసులు**


ప్రారంభానికి నోచుకోని పెనుమూరు బస్టాండ్ కాంప్లెక్స్

మండల ప్రజల కల నెరవేరేనా ఎన్నికల కోడ్ కూసేవేళ అయినా ప్రారంభానికి నోచుకోని మండల కాంప్లెక్స్ అవస్థల్లో లో ప్రయాణికులు అవస్థలు పడుతూ ఉన్న... పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండల కేంద్రంగా పెనుమూరులో ఏళ్ల తరబడి సమస్యగా మారిన బస్టాండ్ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణం అధికార పార్టీ నాయకులు ఎట్టకేలకు చేపట్టారు. ఒక కోటి..17 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టారు. పెనుమూరు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడు మాజీ ఎంపీ జ్ఞానేందర్ రెడ్డి వర్సెస్. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి వర్గీయులతో వర్గ విభేదాలుతోనే పెనుమూరు మండల ప్రజల ఎన్నో ఏళ్ల కల నిరాశగా మిగిలిపోయే దుస్థితిలో బస్టాండ్ కాంప్లెక్స్ పనులకు ఆటంకాలుగా ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. అయితే పెనుమూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాల కారణంగా నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకో లేకపోయింది. బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుండి రూ.కోటి 17 లక్షల రూపాయలకు గాను ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు కాకపోవడం తోనే ప్రారంభానికి నోచుకోలేదంటూ కాంట్రాక్టర్లు వాపోతున్నారు. అయితే వర్గ విభేదాల కారణంగా రెండు నెలల క్రితం నియోజకవర్గం ఎమ్మెల్యే నారాయణ స్వామి వర్గీయులు కాంప్లెక్స్ పనుల్లో ఫ్లోరింగ్ పనులకు 50 లక్షల రూపాయలతో ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. పనులు జరిగే రెండు నెలలు గడుస్తున్న కాంప్లెక్స్ ప్రారంభానికి నోచుకో లేకపోయింది. దీంతో ఆర్టీసీ బస్సులు నడపాలంటే కూడా అసౌకర్యాల మధ్య ప్రయాణికులు తీవ్రవాస్తులకు గురవుతున్నారు. దీనికి తోడు టాటా మ్యాజిక్, ఆటోలు డ్రైవర్లు ఇష్టానుసారంగా బస్టాండ్‌లో ఎక్కడబడితే అక్కడ ఆటో వెళ్ళిపోయాడంతో బస్సులు నడిపే డ్రైవర్ అవుతున్నారు. ఇదిలా ఉండగా బస్టాండ్ కాంప్లెక్స్ లో చిన్నచిన్న దుకాణదారులు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. అయినా మండల అభివృద్ధి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్గ విభేదాలతోనే ప్రారంభానికి నోచుకోని బస్టాండ్ కాంప్లెక్స్ మండలంలో అధికార పార్టీలో వర్గ విభేదాల కారణంగా కాంప్లెక్స్ నిర్మాణ పనులకు అడ్డంకులుగా ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎన్నో ఏళ్ల కలగా ఉన్న బస్టాండ్ నిర్మాణ కాంప్లెక్స్ నిర్మాణ పనులు అధికారంలో ఉన్న ప్రభుత్వమే ప్రారంభిస్తుందో... లేక 2024 ఏర్పడే కొత్త ప్రభుత్వం ప్రారంభిస్తుందో వేచి చూడాల్సి ఉంది...

పెనుమూరు, మేజర్‌న్యూస్

## పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమే...

### - మాజీ మంత్రి అమర్ నాథ్ రెడ్డి



**గంగవరం మేజర్ న్యూస్:** పట్టు రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది టిడిపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గంగవరం పంచాయతీలలోని పలు గ్రామాలలో ఆదివారం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గంగవరం పంచాయతీ కేంద్రంలో ఆయనకు భారీ గజమాలతో స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. రాష్ట్రానికరాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజా శ్రేయస్సే తన ధ్యేయంగా ప్రజల కోసం అనునిత్యం ఆరట పడే చంద్రబాబు నాయుడిని ముఖ్య మంత్రిని చేయాలని ఆయన ప్రజలకు తెలిపారు. మండల కేంద్రమైన గంగవరం పంచాయితీ పరిధిలో గల గంగవరం,సాయినగర్, సాయిగార్డెన్, శ్రీలంక కాలనీ,లలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరం వైసిపి పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని మరిచి అన్యాయమని ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నాడు అన్నారు. అంతేకాకుండా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రైతాంగ వ్యవస్థకు పెద్దపేట వేయాలన్నారు. అలాంటిదే ఈ ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన హామీలను మరిచి అసలు రైతుల్ని పట్టించుకోలేదన్నారు. ముఖ్యంగా పట్టు రైతులకు ప్రభుత్వం నుండి అందాల్సినవి ఏవి అందలేదని విమర్శలు కురిపించాడు. ఇంకా ముఖ్యంగా రాబోవు 2024 ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గానికి తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తన పేరును ప్రకటించారని అందుకుగాను ప్రజలు పెద్ద మనసుతో తమను ఆశీర్వదించాలన్నారు.ప్రజలు తమ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్ళీ శాసనసభకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, గంగవరం మాజీ సర్పంచ్ మురళి,నారాయణ ,ప్రసాద్ నాయుడు,మురళి, ఆనంద్, బాలాజీ,శివారెడ్డి, రాజారెడ్డి, శివాజీ,ఎస్ సి సెల్ అధ్యక్షులు రవి,చిట్టిబాబు, కీలపట్ల సర్పంచ్ చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు,హరిబాబు, బత్తిగౌడ్,రహీం, భరత్, గిరిధర్ గోపాల్, అశోక్, జయకుమార్, మహిళా నాయకురాళ్ళు శివకుమారి, జయమ్మ,వరలక్ష్మి మరియు జనసేన నాయకులు దిలీప్, చంద్ర, నాగరాజు, రమేష్, పవన్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు అక్కుపల్లి వెంకట సుబ్బయ్య సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే బియ్యపు


స్వాతంత్ర సమరయోధులకు విగ్రహాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్లన్యూస్:** మండలంలోని వాగువేడు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు అక్కుపల్లి సుబ్బయ్య యాదవ్ సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆదివారం వాగువేడు గ్రామంలో సుబ్బయ్య మనవడు అక్కుపల్లి మహేష్ యాదవ్ సుబ్బయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్వాతంత్ర సమరయోధులు వెంకట సుబ్బయ్య యాదవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా సచివాలయం ఆవరణలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏం పేరు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి 1958లో రూ.2116 విరాళంగా అందించారన్నారు. ఈ రోజుల్లో ఒక వ్యక్తి చనిపోతే 10 15 రోజుల్లో వారిని మర్చిపోవడమే పరిపాటిగా ఉందని, అయితే ఆయన మనవడు వారి తాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా వారి తాత పేరు మీద ట్రస్టును ఏర్పాటు చేసి 10 లక్షలు పేద విద్యార్థులకు చదువుల కోసం వెచ్చించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెలహరి, అక్కుపల్లి బానుమూర్తి యాదవ్, నాగోలు శ్రీనివాసులురెడ్డి,గున్నేరు కిషోర్ రెడ్డి, కునటి రమణయ్య యాదవ్, సిలవనూరు వాసుదేవ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, భూషణం యాదవ్, సురేంద్ర, శంకర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో విద్యా ప్రమాణాలు నాశనం

**- టిడిపి జనసేన అధికారంలోకి రావడం తథ్యం**
**- యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం**
**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా ప్రమాణాలు పూర్తిగా నాశనమయ్యాయని, విద్యార్థులకు అందాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు అందక పేద విద్యార్థులు చదువులు మానేసి పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీన్ని చూసిన తల్లిదండ్రులు మానసిక ఆవేదనకు గురవుతున్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో యువతకి జరుగుతున్న అన్యాయంపై ఆయన మాట్లాడారు. గతంలో చేసిన తప్పును మళ్ళీ చేయమని మేము వేసే మొదటి ఓటు చంద్రబాబుకే వేస్తామని, యువతిలో వచ్చిన మార్పుతో చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో అండగా నిలుస్తామని చెప్పడం జగన్ను ఇంటికి సాగనంపడంలో యువత సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో యువతలో భారీ స్పందన లభించిందన్నారు. జగన్మోహన్ రెడ్డికి మతిస్థిమితం లేక రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా చంద్రబాబు మార్కు ఎక్కడ ఉంది అంటూ సవాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో కాదు దేశంలో ఏ మూలకెళ్ళినా చంద్రబాబు మార్కు చేసిన అభివృద్ధి కంటికి కనిపిస్తుందని, రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడులు రావడానికి కారణం చంద్రబాబు కారణమని దీనిపై చర్చించడానికి దేనికైనా సిద్ధమని అని అసలు జగన్ మోహన్ రెడ్డి సిద్ధమని బ్యానర్లు వేసుకోవడం తప్ప దేనికి సిద్ధంగా లేదని, గద్దె దించడానికి మాత్రం ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎద్దేవ చేశారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు వచ్చాయంటే అది చంద్రబాబుతోనే సాధ్యమైందన్నారు. గరుడ ఫ్లైఓవర్ దేశంలోనే ది బెస్ట్ ఫ్లైఓవర్ గా ఉండాలని మంచి డిజైన్ ఇస్తే కక్కుర్తి పడి డిజైన్లు నాశనం చేసి ఫ్లైఓవర్ ను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. దీనిపై భూమన అభినయ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిలు చర్చించడానికి మేము సిద్ధమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20లక్షల ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తాంఅన్నారు. ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తాం అని ఆయన తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు ఎంత అవసరమో విద్యార్థి యువత అర్థం చేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనారు మహేష్ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు హేమంత్ రాయల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసు, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, శ్రీరామ్ బాబి, సంతోష్, ఢిల్లీ రాయల్ పాల్గొన్నారు.





# క్రీడలతోనే యువతకు మానసికోల్లాసం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం రేణిగుంట ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలోనీ ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్. ఆదివారము రేణిగుంట రైల్వే క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట సర్పంచ్ నగేషం క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో జరిగిన హెూరాహెూరీగా పోటీల్లో బెస్ట్ ఆఫ్ త్రి మ్యాచ్లలో ఇండియన్ రైల్వే ఇనిస్ట్యూట్ టీం మధు ఫ్రెండ్స్ టీం తలపడేయి. ఇండియన్ రైల్వే ఇనిస్ట్యూట్ టీం విజేతగా నిలిచి కప్పు కైవసం విజేతగా నిలిచి కప్పు కైవసం చేసుకుంది. విజేత జట్టు సభ్యులకు మండల కోఆప్షన్ మెంబర్ హసన్ సాహెబ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువతకు క్రీడల వల్ల మానసిక విలాసం కలుగుతుందని అన్నారు. ప్రధానంగా నేటి యువత సెల్ ఫోన్లు తోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని అందువల్ల మానసిక ఒత్తిడికి లోనై అనేక ఆరోగ్య సమస్యలు చిన్నతనంలోనే తెచ్చుకుంటున్నారని తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం కేటాయించి క్రీడామైదానానికి యువత క్రీడలలో పాల్గొంటే మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్య సమస్య దరిదాపుల్లోకి రాదని పేర్కొన్నారు. యువతకి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జూలియన్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ బాబు, రిఫ్రి మధు, రాజేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్సిపీ వార్షికోత్సవం

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



ఆర్ సి పి పాఠశాలలో చిన్నారుల నృత్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్సీపీ గురుకులంలో ఆదివారం ఆ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సాంస్కృతిక కళా ప్రదర్శనలతో ఆహూతులను ఉర్రూతలూగించారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆటపాటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వార్షికోత్సవాలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయనీ, సీనియర్ విద్యార్థులు జూనియర్లకు బాసటగా నిలవాలని శ్రీపవిత్రారెడ్డి సూచించారు. ఆర్సీపి గురుకులం అధినేత ఢిల్లీ బాబు, కరస్పాండెంట్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నించినందుకు వ్యక్తిపై దాడి

**గంగవరం, మేజర్‌న్యూస్:** అన్యాయాన్ని ప్రశ్నించినందుకు ఓ వ్యక్తి పై గుర్తుతెలియని వ్యక్తులచే దాడి చేసి గాయపరిచి ఆసుపత్రి పాలైన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని గంగవరం పంచాయతీ మన్నారు నాయనపల్లి గ్రామానికి చెందిన బాధితుడు విజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు... మాజీ సైనికుడు అయిన ఉదయ్ కుమార్ అనే వ్యక్తి అన్యాయంగా చెరువు స్థలంలో కాలువలు తీసి గట్టుగా వేసి ఆక్రమించుకొని తమ భూములోకి కలుపుకునేందుకు ప్రయత్నం చేయగా అన్యాయమని ప్రశ్నించినందుకు నాపై ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు ద్వారా దాడి చేయించారని, ఈ సంఘటనలో కుడి భుజం ఎముక విరిగిందని తెలిపారు. అంతే కాక నాపై పిడిగుద్దులు గుద్దుతూ మా జోలికి వచ్చే ధైర్యం ఎవ్వరికీ లేదని అలాంటిది నన్ను ప్రశ్నిస్తావని హెచ్చరించారని తెలిపారు. ఆ సమయంలో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని తప్పించుకొని నా భార్య భవాని, తమ్ముడు సహాయంతో పలమనేరు ఏరియా ఆసుపత్రికి చేరుకున్నట్లు తెలిపారు నేను ట్రాక్టర్ను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నానని ఇప్పుడు కుడి భుజం ఎముక ఫ్రాక్చర్ కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తెలిపారు. దాడి జరిగిన సంఘటన గురించి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని నాపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి ఉదయ్ కుమార్ అనే వ్యక్తి నుంచి నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉందని మమ్మల్ని కాపాడాలని వారు ఈ సందర్భంగా పోలీసులను అభ్యర్థించినట్లు తెలిపారు.



# ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతి

**గంగవరం, మేజర్‌న్యూస్:** పలమనేరు సబ్ డివిజన్ పోలీసు బందోబస్తు మధ్య ఏపీపీఎస్ గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించడంలో భాగంగా ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నట్లు పలమనేరు డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాపీయింగ్, తదితర అంశాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగేలా గట్టి చర్యలను జిల్లా ఎస్పీ ఆదేశాలతో తీసుకున్న పలమనేరు పోలీసులు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని పలమనేరు డిఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు ఏపీపీఎస్ గ్రూప్-2 పరీక్షలు నిర్వహి స్తున్నట్లు, పలమనేరు సబ్ డివిజన్ పరిధి లోని పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీ పోలీసు అధికారుల పర్యవేక్షణలో అవకతలు, మాస్ కాపీయింగ్ తదితర ఘటనలు జరగకుండా పకడ్బంది చర్యలను తీసుకున్నామన్నారు. నగరంలో ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమలులో పెట్టడంతో పాటు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో వైఫై, జిరాక్స్ సెంటర్లు మూసేయించి సజావుగా పరీక్షలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామ న్నారు. పరీక్షా కేంద్రాలలో ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఏపీపీఎస్ గ్రూప్ 2 రాత పరీక్షను నిర్వహించడం జరిగిందని ఏదేని ఘటనలు జరిగి ఉంటే పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని అట్టి వారి పైన చట్ట ప్రకారం చర్యలను తీసుకోవడమే కాక క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**– సీతమ్స్ ప్రిన్సిపాల్ వెంకటా చలపతి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాలను ప్రారంభించి 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనా కార్యక్రమం నగరంలోని స్థానిక సీతమ్స్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీతమ్స్ కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వెంకటాచలపతి మాట్లాడుతూ జూనియర్లు తమ లక్ష్యాలను సాధించడానికి సానుకూల మార్గంలోకి వెళ్లడానికి పూర్వ విద్యార్థులు మద్దతు ఇవ్వాలని సూచించారు. వారి విజయ సమయంలో వారు ఎదుర్కొన్న పోరాటాలు ఏమిటి వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారి సమస్యలను ఎలా అధిగమించారు. వారు యువ తరానికి ప్రేరణగా ఉండాలని వివరించారు. అనంతరంసీతమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. వెంకట చలపతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలి వారి పరిశ్రమలలో వారి నిజ సమయ అనుభవాలు ఏమిటి, వారు తమ పోరాటాలను ఎలా ఎదుర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి, వారు ఈ కళాశాలలో తమ పాత రోజులు ఎలా గుర్తుంచుకోగలరు. పూర్వ విద్యార్థులందరూ వారి నైపుణ్యాల ఆధారంగా వారి కంపెనీలలోని జూనియర్లను సూచించాలని తెలియజేసారు. పూర్వ విద్యార్థులు కూడా తమ కళాశాల రోజుల్లో తమ అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతమ్స్ అకడమిక్ డీన్ డాక్టర్.ఎం. శరవణన్, అధ్యాపకులు, పూర్వ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు కళాశాల చైర్మన్ కె. రంగనాదం, విద్యా సలహాదారు కె ఎల్ నారాయణ, మేనేజింగ్ ట్రస్టీ డి ఎ. కల్పజ, సెక్రటరీ డి కె బద్రి నారాయణ అభినందించారన్నారు.



పూర్వ విద్యార్థుల పూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథి వెంకటాచలపతి

# ముదిరాజ్ సంఘం మహిళ కమిటీ ఎన్నిక

**అధ్యక్షురాలిగా కోనేటి నాగలక్ష్మి,**
**యువతి అధ్యక్షురాలిగా పిల్లారి అమరావతి**
**- శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులుగా ఆకుల సునీత**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ మహిళ ముదిరాజ్ కమిటీని ఆ సంఘ అధ్యక్షులు వైవి రమణయ్య ప్రకటించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ సంఘ మహిళా అధ్యక్షురాలుగా కోనేటి నాగలక్ష్మి, యువత అధ్యక్షురాలుగా పిల్లారి అమరావతి, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షురాలుగా ఆకుల సునీత, ప్రధాన కార్యదర్శిగా అలుకుల సుజాత, గౌరవ అధ్యక్షురాలిగా బొజ్జ పద్మశ్రీ, ఉపాధ్యక్షురాలుగా ఆర్ శ్రీవిద్య, జాయింట్ సెక్రెటరీలుగా కే అలేఖ్య, ఎం.లత, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బి రాజేశ్వరి, ఎం అరుణ, కార్యవర్గ సభ్యులుగా సి మునెమ్మ, ఎం లలిత, సి నాగమణి, కే సుబ్బమ్మ, వి శ్యామల, కే స్వాతి, ఏ సురేఖ, కే వరలక్ష్మి, ఏ సుమలతలను నియమించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కోనేటి నాగలక్ష్మి యువత మహిళా అధ్యక్షురాలు పిల్లారి అమరావతి సంయుక్తంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళలు చైతన్యవంతం అయితేనే ఆ కుటుంబమంతా కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రతి ముదిరాజ్ కుటుంబం విద్యారంగంలో ఆర్థికపరంగా రాజకీయంగా ఎదగాలని మహిళకు ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని సావిత్రి పూలే బాయ్ నీ ఆదర్శంగా తీసుకుని ముదిరాజ్ జాతిని ముందుకు నడిపిస్తామని ముదిరాజ్ సంఘ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఆర్థిక సహాయం అందించిన టిడిపి నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం కుప్పం మండలం, మంకలదొడ్డి పంచాయతీ, ములకలపల్లి గ్రామంలో వెంకటమ్మ అకాల మరణం చెందినారు వారి మట్టి ఖర్చులకుగాను పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తెలుగు దేశం పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మురళి, మంకల దొడ్డి పంచాయతీ యూత్ అధ్యక్షులు విజయ్ కుమార్,స్థానిక నాయకులు చంద్రమౌళి. కనకరాజులు, మురళి మునిరత్నం పాల్గొన్నారు.

## అంబేద్కర్ ధర్మ పోరాట శాఖ ఇండియా నూతన కార్యవర్గం ఏర్పాటు



**తిరుపతి మంగళం, మేజర్‌న్యూస్:** స్థానిక అంబేద్కర్ భవన్లో ఆదివారం అంబేద్కర్ ధర్మ పోరాట శాఖ ఇండియా నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏడిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ.రామచంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్రాహ్మణులకు పెద్దపీట వేస్తున్నారని మనము మన జాతి అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు వెంకటయ్య నాగరాజు ప్రసాదు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బండారు పార్థసారధి నియామకం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన బండారు పార్థసారధిని భరతీయజనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ నియామక పత్రాన్ని విడుదల చేసారు.. నియామకం పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

## దళితుల భూమిని కాజేసి... తమపైనే దాడి



**గంగవరం, మేజర్‌న్యూస్:** దళితుల భూమిని అగ్రకుల పెత్తందారులు అన్యాయంగా కాజేయడమే కాకుండా అడిగిన పాపానికి దళితులపైనే దాడి చేసిన సంఘటన గంగవరం మండలం గంద్రాజుపల్లి వద్ద ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు శ్రీనివాసులు, లక్ష్మమ్మ తెలిపిన వివరాల మేరకు గంద్రాజుపల్లి వద్ద సర్వేనెంబర్ 189/1 1.42 సెంట్లు వ్యవసాయ భూమి తన తండ్రి సూర మునెప్ప, ఆరెప్ప, గంగప్పలది ఉమ్మడి ఆస్తి అని వివరించాడు. సదరు భూమిని లక్ష్మీపతి వద్ద నుండి కుమార్ దాస్ అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు చెపుతున్నాడని తెలిపాడు. తమ భూములను ఇప్పటివరకు ఎవరికీ అమ్మ లేదని, బాధితుడు వాపోయాడు. ఈనెల 21వ తేదీన కుమారు దాస్ భూములో మట్టి తోలుతున్నట్లు తెలుసుకొని తనతోపాటు లక్ష్మమ్మ, శ్యామల, సీతమ్మ నాగరత్నమ్మ, వికలాంగులైన వెంకటేష్, వెంకటరమణ భూమి వద్దకు వెళ్లి కుమార్ దాసును అడుగుతుండగా రెచ్చిపోయి నన్ను, మా ఆడవాళ్లను కొట్టి బెదిరించాడని తెలిపారు. అదేవిధంగా మాపైన కసి తీర్చుకోవడానికి మా దళితులను రెచ్చగొట్టి మట్టి తోలుతున్న చలపతి, గట్టప్ప, రంగయ్యలను ట్రాక్టర్లు నిలిపివేయండని అడుగుతుండగా వారు కూడా మాపైన దాడి చేసి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గంగవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్సీవిని కలిసిన టీడీపీ నాయకులు



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సి వి నాయుడుని ఆదివారం సుళ్ళురూపేట టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండలం అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, శోభన్ నాయుడు, నాగేంద్ర నాయుడు, ప్రసాద్ నాయుడు, శేఖర్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, గోగినేనిసురేష్ నాయుడు పరుశురాం ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కలిసిన కొట్టేసాయి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** కొణిదల వారి విజయం కొట్టే వారి లక్ష్యం అనే నినాదంతో జనసేన పార్టీ ప్రచార రథాలను నిన్నటి దినం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో కొట్టేసాయి ముచ్చటించారు. స్థానికంగా పార్టీ విషయాలను పవన్ కళ్యాణ్‌కి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కూటమిలో భాగంగా ఉమ్మడి అభ్యర్థిగా ఎవరికి టికెట్ కేటాయించినా శ్రీకాళహస్తి లోని జనసైనికులు అందరూ కలసి పనిచేస్తామని, భారీ మెజారిటీ తీసుకువస్తామని కొట్టే సాయి పవన్ కళ్యాణ్ కి వివరించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీని ప్రజలకు మరింత చేరువు చేసే విధంగా ప్రతి ఒక్క జన సైనికుడు కష్టపడి పని చేయాలని,జనసేన టిడిపి కూటమి విజయానికి దోహదపడాలని కోరడం జరిగింది.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా నాగాస్త్ర -2కే 24

### - ముఖ్య అతిథిగా సినీ హీరో కిరణ్ అబ్బవరం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల 23 వ వార్షికోత్సవం (నాగాస్త్ర -2కే 24) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 'రాజా వారు రాణి గారు', ఎస్ఆర్ కల్యాణమండపం' సినిమాలలో నటించిన సినీ హీరో కిరణ్ అబ్బవరం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఆయన అలరించారు. తనదయిన శైలిలో మాట్లాడుతూ ఇంతటి విద్యార్థులతో కలసి పాటలు, డాన్స్ తోను ఆహ్లాదకరమయిన వాతావరణంలో గల కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యను అభ్యసించడం విద్యార్థులు చేసుకొన్నా అదృష్టమని తెలిపారు. విద్యార్థులతో తన సినీ జీవిత విషయాలను పంచుకొన్నారు. కాలేజీ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి.నాగరాజ్ మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ బోధన, పరిశోధనలలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును సంతరించుకొని ఈ రోజు 23 వ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల వైస్ చైర్మన్ డా .ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ విద్యారంగడంలో ఆధునిక సాంకేతికను గరిష్టంగా వినియోగిస్తూ చక్కటి మౌలిక సదుపాయాలతో అపారమైన అనుభవం గడించిన అధ్యాపక బృందంతో పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ తదనుగుణముగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ముందడుగు వేస్తున్నదని, ప్లేసెమెంట్ల విషయములోను ప్రపంచంలోని అతిపెద్ద బహుళార్ధసాధక కంపెనీ (ఎంఎన్‌సి)లలో ఆకర్షణీయమైన ప్యాకేజీలను విద్యార్థులు అందుకునేలా తీర్చిదిద్దుతుంది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో బోధన, బోధనేతర రంగాలలో విశేష ప్రతిభకనబరచిన సిబ్బందిని, సినీ హీరో కిరణ్ ఆబ్బవరంను విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజ్, చైర్ పర్సన్, ఎన్. శాంత నాగరాజ్, వైస్ చైర్మన్ డా.ఎన్ సునీల్ రాజ్, సీఈఓ ఎన్.సాగర్ రాజ్ సన్మానించారు. అకాడమిక్ టాపర్స్‌కు సినీ హీరో కిరణ్ అబ్బవరం చేతుల మీదుగా నగదు పురస్కారం ఇచ్చారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

## జయహో బిసి సభకు జనప్రవాహం పోటెత్తాలి

### : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు మంగళవారం మద్యాహ్నం తిరుపతి నగరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే 'జయహో బిసి' కార్యక్రమానికి పెద్దయెత్తున జనప్రవాహం పోటెత్తాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి పిలుపునిచ్చారు. పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణం లోని స్థానిక టీడీపీ కార్యాలయంలో బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొరైరాజ్ రెడ్డి, మునిరాజా యాదవ్‌ల ఆధ్వర్యంలో సమావేశమైన బిసి విభాగం నాయకులు ఇటీవల శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో 'జయహో బిసి' కార్యక్రమం జరిగిన తీరును విస్తృతంగా చర్చించినట్లు దశరధాచారి పేర్కొన్నారు. అగ్రకుల దురహంకారంతో పేట్రేగిపోతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం యొక్క బడుగు బలహీన వర్గాల వ్యతిరేక చర్యలను బిసి వర్గాలకు వివరించేందుకు ఉద్దేశించిన జయహో బిసి కార్యక్రమం అన్ని నియోజక



వర్గాలలో పూర్తి స్థాయిలో విజయవంతం అవుతోందని దశరధాచారి పేర్కొన్నారు. బిసి వర్గాలను ఓటింగ్ యంత్రాలుగా వాడుకుంటూ మోసపూరిత హామీలను గుప్పించి, బిసి ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి తన వికృత రూపం బహిర్గత పరచి గడచిన నాలుగు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్న బిసి వర్గాల అంతమే లక్ష్యంగా మూక దాడులకు పాల్పడుతున్నాడని దశరధాచారి ఆరోపించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకులు,పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,ముఖ్యంగా బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్‌రవి, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, తిరుపతి పార్లమెంటు నాయకులు గోవిందు, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి ముదిరాజ్, మునిసుబ్బారెడ్డి, మణికంఠ, దొరబాబు, గోవిందస్వామి, మురళి, చింతగింజల సునీల్, శివారెడ్డి, గణేష్, గోపాల్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, ముని కుమార్, మహేష్, ముని పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### – సీతమ్స్ ప్రిన్సిపాల్ వెంకటా చలపతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీనివాస ఇన్‌స్టూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాలను ప్రారంభించి 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనా కార్యక్రమం నగరంలోని స్థానిక సీతమ్స్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీతమ్స్ కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వెంకటాచలపతి మాట్లాడుతూ జూనియర్లు తమ లక్ష్యాలను సాధించడానికి సానుకూల మార్గంలోకి వెళ్లడానికి పూర్వ విద్యార్థులు మద్దతు ఇవ్వాలని సూచించారు. వారి విజయ సమయంలో వారు ఎదుర్కొన్న పోరాటాలు ఏమిటి వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారి సమస్యలను ఎలా అధిగమించారు. వారు యువ తరానికి ప్రేరణగా ఉండాలని వివరించారు. అనంతరంసీతమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. వెంకట చలపతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలి వారి పరిశ్రమలలో వారి నిజ సమయ అనుభవాలు ఏమిటి, వారు తమ పోరాటాలను ఎలా ఎదుర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి, వారు ఈ కళాశాలలో తమ పాత రోజులు ఎలా గుర్తుంచుకోగలరు. పూర్వ విద్యార్థులందరూ వారి నైపుణ్యాల ఆధారంగా వారి కంపెనీలలోని జూనియర్లను సూచించాలని తెలియజేసారు. పూర్వ విద్యార్థులు కూడా తమ కళాశాల రోజుల్లో తమ అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతమ్స్ అకడమిక్ డీన్ డాక్టర్.ఎం. శరవణన్, అధ్యాపకులు, పూర్వ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు కళాశాల చైర్మన్ కె. రంగనాదం, విద్యా సలహాదారు కె ఎల్ నారాయణ, మేనేజింగ్ ట్రస్టీ డి ఎ. కల్పజ, సెక్రటరీ డి కె బద్రి నారాయణ అభినందించారన్నారు.



పూర్వ విద్యార్థుల పూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథి వెంకటాచలపతి

## స్పందన కార్యక్రమం రద్దు : జిల్లా ఎస్పీ జాషువా



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం పోలీస్ శాఖ నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దయింది. అనివార్య కారణాలతో నేడు రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జాషువా ఒక ప్రకటనలో తెలియజేశారు.

### తొలి విడత అభ్యర్థుల ప్రకటనపట్ల

# టీడీపీ నేతల హర్షం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తొలి విడత అభ్యర్థులను ప్రకటించడం పట్ల జిల్లా తెలుగుదేశం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తొలి జాబితాను విడుదల చేశాయి. టీడీపీ - జనసేన పొత్తు ప్రజలు కావాలనుకుంటున్నది. మనస్ఫూర్తిగా వారు మెచ్చినది తెలుగుదేశం జనసేన పార్టీల పొత్తు చారిత్రక అవసరమని ఇందులో భాగంగానే ఇరు పార్టీలు మొత్తం 99 మంది అభ్యర్థులను ప్రకటించడం జరిగిందన్నారు. టీడీపీ - జేఎస్పీ తరపున ప్రకటించిన ప్రతీ ఒక్క అభ్యర్థులపై ఇరు పార్టీలు ఎంతో నమ్మకం ఉంటుందని, రాష్ట్రంలోని ఒక కోటి 3 లక్షల 33 వేల మందికి పైగా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని ఈ జాబితాను సిద్ధం చేశారు. దేశ రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు బహుజనులలకు ఏ పార్టీ ఇవ్వనన్ని సీట్లను తెలుగుదేశం- జనసేన పార్టీలు ఇచ్చాయని, ఈ తొలి జాబితాతో అభ్యర్థుల్లో గెలుపుపై మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది. తొలి జాబితాలో 23 మంది కొత్తవారికి సీట్లు కేటాయించారు, 99 సీట్లలో 15 శాతం సీట్లు మహిళాలకు కేటాయించడం జరిగిందని, మాదిగ సామాజికవర్గం నుంచి 11 మంది, మాల సామాజికవర్గం నుంచి 8 మంది నేతలకు అవకాశం కల్పించడం జరిగిందని, చదువుకున్న వారికి ఈ జాబితాలో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు, జాబితాలో 63 మంది అభ్యర్థులు పట్టభద్రులు ఉన్నారు. ముగ్గురు అభ్యర్థులు వృత్తిరీత్యా వైద్యులు, ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే నాయకులను కూటమి ఎంపిక చేసింది. మరో వైపు చూస్తే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితా సంచలనం రేపుతోంది, తెలుగుదేశం పార్టీ అభ్యర్థల జాబితాను చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైంది. అధికార వైసీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీసం అభ్యర్థులు దొరకడం లేదు. వైసీపీ ప్రకటించిన ఇన్ ఛార్జ్ లు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కారన్న జగన్ వ్యాఖ్యలే అందుకు కారణం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అణగదొక్కిన ఎస్సీలకు ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారని,మొత్తంగా ఎస్సీలకు 19 సీట్లు ఇచ్చామని గర్వంగా చెప్ప గలమని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన ఎస్సీలకు తెలుగుదేశం పార్టీ ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సంయుక్తంగా ఈ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టబోతున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




హర్ష వ్యక్తం చేస్తున్న టీడీపీ జిల్లా నాయకులు

# బొజ్జల సుధీర్ ఆలయాభివృద్ధిని చూసి మాట్లాడండి..

## - అసత్యాలు పలకవద్దు : దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట దిగజార్చే విధంగా అసత్య ఆరోపణలు చేయొద్దని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డికి శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హితవు పలికారు. ఆదివారం అంజూరు తారక శ్రీనివాసులు సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సూక్ష్మ నంది బంగారు గంటలు మాయం అయినట్లు బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపణలు చేశారని, రాతి ధ్వజస్తంభం వద్ద సూక్ష్మ నందికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బంగారు కవచం చేయించారని, ఆ సందర్భంగా పాత ఇత్తడి గంటలు తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పాత వాటిని ఆలయ అలంకార మండపంలో భద్రం చేసినట్లు వాటిని మీడియా ఎదురుగా చూపించి ఇత్తడిని బంగారు అని ఆరోపించడం సుధీర్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. ఆలయంపై ఆరోపణ చేసేటప్పుడు సమగ్ర సమాచారం తెలుసుకుని ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతగా వ్యవహరించాల్సింది పోయి, ఎవరు ఏది చెబితే ఆ ఆరోపణలు చేయడం తగదన్నారు. తిరుమంజనం గోపురం విశిష్టత కాపాడుతూ మెట్లు ఏ మాత్రం అణువంతు కూడా దెబ్బతినకుండా, వాటిపై ఇనప మెట్లను సులభంగా ఎక్కేందుకు ఏర్పాటు చేస్తున్నామని, కేవలం మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక దర్శనాల కోసమే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శివం టు శివం రోడ్డు 19 లక్షలతో టెండర్ పిలిచి పనులు చేపడుతున్నారని, దీనిపైన అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. నాలుగు మాడ వీధుల్లో ఆధునిక లైటింగ్ విధానం తీసుకొచ్చే పనులు రెండు కోట్లతో



చేపట్టామని, డిపార్ట్మెంట్ అప్రూవల్ మూలంగా ఆలస్యం జరిగిందే తప్ప శివరాత్రి ముందు హడావుడిగా పనులు చేయడం లేదని, దైవకార్యం వైభవంగా నిర్వహించడానికి అవసరమైన పనులు అత్యవసరం పేరిట చేపట్టి యుద్ధ ప్రతిపాదకంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా సన్నిధి వీధిలో డబల్ రోడ్డు వచ్చే విధంగా నూతన రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. సన్నిధి వీధిలోకి తేరు వీధి నుంచి వచ్చేలా కూడా రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, వాహనం మండపానికి అడ్డుగా లేకుండా గాంధీజీ విగ్రహాన్ని పక్కకు జరిపి ఏర్పాటు చేస్తున్నాం తప్ప గాంధీజీ విగ్రహాన్ని తొలగించలేదన్నారు. కేవలం రాజకీయాల కోసం ఆరోపణలు చేస్తే మరో రకంగా రాజకీయాలు చేసుకోవాలని, దేవాలయంపై అసత్య ఆరోపణలతో దక్షిణ కైలాస ప్రతిష్ట దెబ్బతీసే విధంగా వ్యవహరించద్దని హితవు చెప్పారు. గత 30 ఏళ్లు అధికారం చలాయించి ఆలయంలో నిర్మాణాత్మక అభివృద్ధి నాలుగు మాడవీధుల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సన్నిధి విధి విస్తరణ తదితర పనులు చేసి ఉండాల్సింది పోయి నేడు తాము చేస్తుంటే అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరిస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకొని, ఆలయానికి ఏనాడు దాతగా ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఇప్పుడైనా మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భూరి విరాళం అందించాలని కోరారు. ఈ సమావేశంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ జయశము, కొండూరు సునీత, రమాప్రభ, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు చింతామణి పాండు, జూలకంటి సుబ్బారావు పట్టణ ప్రముఖులు కొండూరు నందా, భాస్కర్ ముదిరాజ్, పాలమంగళం రవి, దేవస్థానం సిబ్బంది, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన గురజాల జగన్



**గంగవరం మేజర్‌న్యూస్:** అమర్నాథరెడ్డిని చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆ మేరకు గంగవరం మండలంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపడుతున్న ఆయన్ను ఆదివారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు చిత్తూరు టికెట్ కేటాయించడంపై జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు, మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు స్పందన కార్యక్రమం రద్దు: కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నేడు జిల్లా కేంద్రంలో జరుగు స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్. షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు శాంతిపురం, రామకుప్పం మండలాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులందరూ ఈ పర్యటనలో నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్ డే ని రద్దు చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## జన సంద్రంగా బోయకొండ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో జన సంద్రంగా బోయకొండ మారింది. ఆదివారం అధిక సంఖ్య లో భక్తులు రావడంతో ఆలయ ఛైర్మన్ నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అమ్మవారి దర్శన ఏర్పాట్లకు చర్యలు తీసు కొన్నారు. వనిత, ఉదయ్ కుమార్, ఎస్-ఎల్ ఎన్ రైస్ ట్రేడర్స్, అమృతహళ్లి, బెంగళూరు వాస్తవ్యులు రూ. 25,001లు ఉచిత అన్నదాన ప్రసాదానికి విరాళం అందజేశారు. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పవన్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పెరుమాళ్ళపల్లిలో జల్లికట్టు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లిలో ఆదివారం జల్లికట్టు అత్యంత వైభవంగా జరిగింది. జల్లికట్టును వీక్షించడానికి చుట్టుపక్కల నుండి ప్రజలు తరలివచ్చారు. జల్లికట్టులో కోడెగిత్తలు యువకులపై కాలు గిరి పరుగులు పెట్టాయి. కోడెగిత్తలకు కట్టిన బహుమతులను చేజిక్కించుకోవడానికి యువకులు పడరాని పాట్లు పడ్డారు. కొన్ని గీతాలు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. జల్లికట్టుతో తిరుమల పల్లి జనసంద్రంతో నిండిపోయింది. కార్యనిర్వాకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.







# నాయి బ్రాహ్మణ సంక్షేనానికి సీఎం కృషి

### - కళ్యాణకట్ట క్షురకులకు రూ.20 వేలు వేతనానికి టీటీడీ
### - మోసం చేసే దగాకులలో మాటలు నమ్మి మోసపోవద్దు
### - టీటీడీ బోర్డు సభ్యుడు సిద్దవటం యానాదయ్య స్పష్టం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి బాటలు వేస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యుడు సిద్దవటం యానాదయ్య తెలిపారు. అదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర సందర్భంగా నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు అమలు కోసం సీఎం జగన్ ప్రత్యేకంగా ఆరు జీవోలు తీసుకొచ్చా న్నారు. ఇందులో భాగంగా జీవో 110 తీసుకొచ్చి తద్వారా రాష్ట్రంలోని హిందూ దేవాలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులందరికీ రూ.20వేలు వేతనం కల్పించడం జరిగిందన్నారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టీటీడీలోని ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 110ను సైతం టీటీడీలో అమలు చేసే దిశగా గత పాలక మండలి బోర్డులు పెట్టి ఆమోదించడం జరిగిందన్నారు. టీటీడీ కార్పొపరేషన్లో చేరిన వారికి మాత్రమేకాక శ్రీవారి సేవ కుల పేరుతో కల్యాణ కట్టలో పని చేస్తున్న 850 మందికి నెలకు రూ.20 వేలు జీతం ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. జరుగనున్న బోర్డులో తీసుకునే నిర్ణయంతో కల్యాణ కట్టలోని క్షురకులందరికీ ఈ వేతనం ఇవ్వనున్నారని తెలిపారు. అయితే టీటీడీలో పనిచేసే ఇద్దరు బ్రోకర్లు నాయి బ్రాహ్మణులను తప్పుదారి పట్టిస్తూ వారి పేరు వీరి పేరు చెప్పి మోసం మోసాలకు పాల్పడి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారన్నారు. వారి నుంచి సుమారు 30 లక్షల వరకు వసూళ్ల చేసి కోర్టుకెళ్లి స్టే తేవడం జరిగిందన్నారు. ఇలాంటి వాటితో న్యాయం జరగదని మాజ మాన్యం అందరికీ వ్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. అయితే కమ్యూనిస్టులు కమర్షిస్తులై కళ్యాణ కట్ట క్షురకులను రెచ్చగొడుతూ మీకు రూ.20 వేలు వేతనం ఇప్పిస్తామని ధర్నాలు, ముట్టడి కార్యక్ర మాలు చేపడతామని చెబుత క్షురకుల నుంచి మరింత దోచుకునే విధానానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కల్యాణ కట్ట క్షురకులకు టీటీడీ ఇవ్వనున్న రూ.20 వేలు వేతనాన్ని గుర్తించి ధర్నాలు చేసి తాము సాధించామని చెప్పుకోవడంతో పాటు వారి వద్ద నుంచి మరింత వసూళ్లుకు పాల్పడేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. చేతనైతే కార్మికులకు మంచి చేయాలని కాని వారిని అవసరాలను వాడుకొని దోచుకోవడం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కల్యాణ కట్టలో పనిచేసే నాయీ బ్రాహ్మణులు ఎవ్వరూ ఇలాంటి మాయ మాటలు నమ్మద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలో జరుగనన్న టీటీడీ బోర్డు సమావేశంలో కల్యాణ కట్ట క్షురకులకు రూ.20వేలు వేతనంపై నిర్ణయం అమలు చేసి వచ్చే నెల నుంచి వారికి ఇదే వేతనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కల్యాణకట్ట నాయీబ్రాహ్మణుల నుంచి చేపట్టిన దోపిడీ వసూళ్లపై బోర్డులో పెట్టి వసూళ్లకు పాల్పడినవారిపై విజిలెన్స్ విచారణ చేపట్టి నిజాలు నిగ్గి తేల్చుతామని స్పష్టం చేశారు. సమావే శంలో నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ చైర్మన్ తొండ మనాటి పుల్లయ్య, వైసిపి నాయకులు లఫ్లీ వెంకటేష్, నాయీబ్రాహ్మణ సంఘ నేతలు వెంకటేష్, ఆంజనేయులు, వీరభద్దరం, కుమార్ పాల్గొన్నారు.

# వైసీపీతోనే వన్నె కులస్తుల అభివృధి సాధ్యం

### చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ విజయానంద రెడ్డి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** వన్నె కులస్తుల అభివృద్ధి వైసీపీ పార్టీతోనే సాధ్యమని చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ విజయానంద రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక గాంధీ రోడ్డు కూడలి నందు తిరుమల బేకరి అధినేత, పారిశ్రామిక వేత్త కన్నన్ ఆధ్వర్యంలో వన్నె కులస్తుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు వైసిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో అధికార పీఠంలో ఎక్కించాలన్నా , అధఃపాతాళానికి తొక్కాలన్నా వన్నియకుల క్షత్రియుల పాత్రే కీలకమని, మాట తప్పని మడమ తిప్పని వన్నియకుల క్షత్రియులు తనను నమ్మి తనకు సంపూర్ణ మద్దతు తెలపడం తనపై మరింత భాధ్యత పెంచిందని ఆయన అన్నారు. జిల్లాలో వన్నియర్ కులస్థులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డినని అందులో భాగంగానే జిల్లాలో రెండు ఎమ్మెల్సీ స్దానాలను , పార్టీ జిల్లా అధ్యక్ష పదవినిచ్చారన్నారు. అంతే కాకుండా ఈ సామాజికవర్గ ప్రతినిధిని పెద్దల సభ రాజ్యసభకు పంపిన ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. తనకు మద్దతు తెలిపిన వన్నియకుల సామాజిక వర్గ అభ్యున్నతికి కట్టుబడి ఉంటానన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని నూటికి నూరు శాతం కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమం లో ఉప మేయర్లు, చంద్రశేఖర్, రాజేష్ రెడ్డి, కార్పొరేటర్లు గణేష్ , వెంకట్, శశి, వేదా టీం వన్నియర్ సంఘ నాయకులు కట్టమంచి కుమార్, పిచ్చాండీ, ఏ ఎల్ ఎస్ ఆరుముగం, అన్నామలై నాయకర్, యువకులు పాల్గొన్నారు.

# పవన్ ఆదర్శప్రాయుడు

### ప్రజా సమస్యల పోరాటంకై జనసేన ఆవిర్భావం : డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎంతో మంది పేదలకు సేవ గుణ తత్వంతో తన సొంత సంపాదన నుండి నిధులు ఇచ్చే ఏకైక వ్యక్తి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అని పీఏసీ సభ్యులు పసుపులేటి హరిప్రసాద్ వ్యాఖ్యానించారు. ఆదివారం తమిళనాడు రాష్ట్రంలో జరిగిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరై మాట్లాడారు. పాతకాలంలో పెద్దలు తమ పిల్లలకు తరతరాలు సరిపోయే ఆస్తులు కూడా పెట్టే వారు. కానీ ఈ విధంగా నోటుకో కూటుకో ఒకరు ఉంటారు. ఎంత సంపాదించిన మనం ఎవరు అనేది ముందు తరానికి గుర్తుండదు. రెండు తరానికి అలాంటి వ్యక్తులు కొందరే ఉంటారు. అలాంటి వ్యక్తులలో ఒకరు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 2014లో చిత్ర సీమలో గొప్ప స్థాయిలో ఉన్న వ్యక్తి సెవెన్ స్టార్ రేంజ్ ఉన్నారు. సినీ చరిత్రలో 50 నుంచి 100 కోట్ల వరకు సంపాదించుకునే సమయంలో ప్రజల కోసం ఏదో చేయాలి, ప్రజల సమస్యల కోసం పోరాటం చేయాలి అని పార్టీ ప్రారంభించారు. 2014 నుంచి ఇప్పటివరకు 10 సంవత్సరాలలో ఎన్నో సినిమాలు తీసి ఎంతో గొప్ప స్థాయికి ఎదగాలనుకుంటారు. అందుకు విరుద్ధంగా పవన్ కళ్యాణ్ అందరికీ ఆదర్శప్రాయుడుగా నిలుస్తూ తన సొంత సంపాదన నుంచి ప్రజల కోసం ఎన్నో సేవలు అందించారు. 2014 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు లకు మద్దతిచ్చి వారికి అధికారం రావడానికి కారకులైన వారు ఎవరైనా ఉన్నారంటే అది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే, 2014లో ఆయన ఒక్కడితోనే ప్రారంభమై ప్రపంచంలోని వారందరు పవన్ కళ్యాణ్ గురించి ఆయన చేసే సేవాగుణం గురించి మాట్లాడుకుంటున్నారంటే ఆయన గొప్పతనం ఏంటి అనేది మనం తెలుసుకోవాలి. మన నమ్మకం ఎలా ఉండాలి అంటే గురువు శిష్యుడు లాగా ఉండాలి, అది వీరబ్రహ్మేంద్రం సిద్ధ లాగా ఉండాలని తెలియజేశారు, ప్రస్తుతం ఇప్పుడు ఉన్న రాజకీయంలో పవన్ కళ్యాణ్ గురువైతే జనసేన నాయకులు, జన సైనికులు సిద్ధ లాగ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారు. తమిళనాడులో ఇలాంటి మహత్తర కార్యం చేస్తున్నాము అంటే ఆయన చేసిన గొప్పతనం గురించి దేశ ప్రజలందరూ తెలుసుకునేలా చేస్తున్నందుకు మనం చాలా గర్వపడాలిఅని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయుడు ఆత్మీయ మిత్రబృందనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు రత్నం, బొలిశెట్టి సత్యనారాయణ బొలిశెట్టి శ్రీనివాస్, మురళి, సోదరి రాయపాటి అరుణ, రాము జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు